ప్రభాత సూర్యుడు లో వచ్చిన కథనానికి

# స్పందించిన ఎంపీడీఓ



**కల్లూరు - ప్రభాత సూర్యుడు:** మండల పరిధి పేరువంచ గ్రామ పంచాయితీ లో తేలిక పాటి వర్షాలు కురిసిన సీసీ రోడ్ల మీద వర్షం నీరు పంట కాలువలా ప్రవహిండం అలాగే సీసీ రోడ్డు పైన వర్షపు నీటితో పాటుగా ఇళ్ల లో వాడిన నీరు కూడా డ్రైనేజ్ లు లేక సీసీ రోడ్ల పైన వరద లా ప్రవహించడం వలన ఆ బజారు ప్రజలు ఆతీవ్ర ఇబ్బందులు పడుతున్నారు అనీ ఆ నీటి వల్ల దుర్గంధం వెదజల్లు తుంది అనీ వచ్చిన కథనానికీ పేరువంచ వచ్చిన ఎంపీడీఓ చంద్రశేఖర్. గ్రామ పంచాయితీ పడమట బజారు లో సీసీ రోడ్డు మీద ప్రవహించే మురికి నీటిని మరియు వర్షం నీటిని రోడ్డు పైకి రాకుండా డ్రైనేజీ తీయించాలని కార్యదర్శి కీ తెలియచేసారు. అక్కడ ఉన్న స్థలమును బట్టి జేసీబీ ద్వారా కానీ మనుషులు ద్వారా కానీ సమస్య వెంటనే పరిష్కరిస్తాం అనీ అక్కడ నివాసులు కీ భరోసా ఇచ్చారు .

# నిబద్ధత గల రాజకీయ మేధావి ఏచూరి



**కల్లూరు - ప్రభాత సూర్యడు:** నేటి రాజకీయాల్లో నిబద్ధతగల రాజకీయ మేధావి నిజాన్ని నిర్భయంగా చెప్పగలిగిన వ్యక్తి పేద ప్రజల కోసం నిరంతరం పోరు బాట లో నడిచిన అపర మేధావి కామ్రేడ్ సీతారాం ఏచూరి. ప్రధాన సెంటర్లో సిపిఎం మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు అధ్యక్షతన ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులు గా సిపిఎం వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు తన్నీరు కృష్ణార్జునరావు, మాజీ జెడ్పిటిసి టిఆర్ఎస్ నాయకులు కట్టా అజయ్ కుమార్ ,ఏ ఏం సి మార్కెట్ కమిటీ చైర్మన్ భాగం నీరజాదేవి, తదితరులు మాట్లాడుతూ విద్యార్థి దశలోనే జవహర్లాల్ యూనివర్సిటీ ఎస్ఎఫ్ఐ విద్యార్థి చైర్మన్ అనగా విసి గా ఉన్న ఇందిరా గాంధీ ని రాజీనామా చేయాలని డిమాండ్ చేసి రాజీనామా చేయించిన ఘనత ఏచూరికి దక్కిందన్నారు. ఆ విధంగా రాజకీయ ప్రవేశం చేసిన ఏచూరి అంచలంచెలుగా ఎదిగి సిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు చేపట్టిన మేధావి అన్నారు. దేశ రాజకీయాల్లో సమన్వయకర్తగా ఉంటూ దేశప్రయోజనాల కోసం ఎన్నో సేవలు చేశారని అన్నారు. దేశంలోనే రైతులను నిరుపేదలు లకు ఎనలేని సేవలందించాలని అన్నారు. దేశ రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని నిలబెట్టుకున్న వ్యక్తిగా నిలిచారన్నారు. వారి మృతి దేశా ప్రజలకు మరియు సిపిఎం పార్టీకి తీరనిలోటని ఏచూరి సంతాప సభలో కొనియాడారు అలాంటి మేధావి మృతి అన్ని వర్గాల ప్రజలకు దేశానికి తీరని లోటు అన్నారు . ఈ కార్యక్రమంలో ,కాంగ్రేసు నాయకులు బాగం ప్రభాకర్ చౌదరి,తురాబలీ, యాకూబ్,బైర్లకాంతారావు తెలుగుదేశం నాయకులు కట్టా గోపాలరావు ,బిఆర్ యస్ నాయకులు రావి సూర్యనారాయణ,సీపీయమ్ నాయకులు ముదిగొండ అంజయ్య,గంపల శ్రీను, బట్టు నరసింహారావు, దోమతొట్టి పుల్లయ్య, సామినేని హనుమయ్య, వీరభద్రం, తిగుళ్ళ బాబు, మోదుగు వెంకయ్య మండెపూడి బసవయ్య, కొమ్మార్జు గోవర్ధన్, అభిమానులు రాజకీయ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికులకు రక్షణ కవచాలు

గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ
రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్



నర్సంపేట (వరంగల్), సెప్టెంబర్ 13, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : గీత కార్మికులకు ప్రమాదాలు జరుగకుండా నివారించడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కాటమయ్య రక్షణ కవచాలు అందిస్తోందని గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ తెలిపారు. పట్టణంలోని సర్వాపురం రేణుక ఎల్లమ్మ గుడి తాటి వనంలో సంఘం అధ్యక్షులు శీలం వీరన్న గౌడ్ అధ్యక్షతన డివిజన్ లోని 6 మండలలాలకు చెందిన గీత కార్మికులకు రక్షణ కిట్లపై శుక్రవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ గౌడ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రక్షణ కిట్లు ధరించడం ద్వారా ప్రాణాపాయం ఉండదన్నారు. ప్రతీ గీత కార్మికుడు ట్రయినర్లు చెప్పిన సూచనలు పాటించి శిక్షణ పొందాలని సూచించారు. సొసైటీ సభ్యులకు మాత్రమే కాకుండా ఏజెన్సీ గీత కార్మికులకు కూడా కాటమయ్య రక్షణ కవచాలు అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆబ్కారీ శాఖ సిఐ. నరేష్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం మొదటి విడత డివిజన్ లోని 33 మంది గీత కార్మికులకు రక్షణ కిట్లు మంజూరు చేసిందన్నారు. రెండో విడత మరో 50 మంది గీత కార్మికులకు కిట్లు మంజూరు చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆబ్కారి ఎస్.ఐ. ఆర్.రాజయ్య, బీసీ వెల్ఫేర్ అధికారులు భాస్కర్, నరేందర్, ట్రైనర్లు తాళ్లపెల్లి నర్సయ్య గౌడ్, నరేష్, ప్రవీణ్, మోకుదెబ్బ జిల్లా అధ్యక్షులు గోపగాని వెంకట్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి మద్దెల సాంబయ్య గౌడ్, జిల్లా కార్యదర్శి కొండి రాము గౌడ్, గంధసిరి సంబరాజ్యం గౌడ్, మర్ధ సురేష్ గౌడ్, కక్కెర్ల నాగయ్య గౌడ్, పొగాకు రమేష్ గౌడ్, మనోహర్ గౌడ్, గట్టు సమ్మయ్య గౌడ్, పూజారి రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల నిర్బంధంలో 'దాస్యం వినయ్ భాస్కర్'



హన్మకొండ, సెప్టెంబర్ 13, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : పార్టీ కార్యకర్తలు, ప్రజలను కలవనివ్వరా నేనేమన్నా విద్రోహక శక్తినా ప్రజల కోసం పనిచేసే సేవకున్ని, ప్రజా సైనికున్ని అని పశ్చిమ మాజీ ఎమ్మెల్యే 'దాస్యం' ఆగ్రహం వ్యక్తం చేశారు. పార్టీ ఫిరాయింపులు, ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై దాడి, మాజీ మంత్రుల అరెస్టులు, నిర్బంధాలు పోలీసులు వ్యవహరించిన తీరుకు నిరసనగా శుక్రవారం బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతున్న దాస్యం వినయ్ భాస్కర్ ను పోలీసులు నిర్భందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కార్యకర్తలు, ప్రజలను కలవనివ్వరా మేమేమన్నా విద్రోహక శక్తులమా, పార్టీ కార్యాలయంలోకి వచ్చేవారి వివరాలు ఎందుకు తీసుకుంటున్నారని, పార్టీ కార్యాలయం గేట్లను ఎందుకు మూసివేస్తున్నారని మండిపడ్డారు. తమని అడ్డుకుంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. అనంతరం హైదరాబాద్ వెళ్లేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. కొద్ది సేపు పోలీసులకు, పార్టీ శ్రేణులకు ఘర్షణ వాతావరణం నెలకొంది. పార్టీ కార్యాలయం గేట్లు మూసి పోలీసులు అడ్డుకున్నారు.

## పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీలో

# నెగ్గిన అవిశ్వాస తీర్మానం

- చైర్పర్సన్ పదవిని కోల్పోయిన చెవుల స్వప్న

- ఇన్చార్జ్ చైర్పర్సన్ గా కొనసాగనున్న వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ రెడ్డి



బలపరీక్ష అనంతరం విజయకేతనం తెలుపుతున్న కౌన్సిలర్లు

**అబ్దుల్లాపూర్ మెట్ - ప్రభాత సూర్యుడు:** గత కొద్ది రోజులుగా రంగారెడ్డి జిల్లా పెద్ద అంబర్ పేట్ మున్సిపాలిటీ కౌన్సిల్లో కొనసాగుతున్న సస్పెన్స్ కు తెరపడింది. చైర్ పర్సన్ చెవుల స్వప్నపై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గింది. దీంతో చెవుల స్వప్న చైర్ పర్సన్ పదవిని కోల్పోవాల్సి వచ్చింది. 24 మంది కౌన్సిలర్లు కలిగిన పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ కౌన్సిల్లో 17 మంది మెజారిటీ కౌన్సిల్ సభ్యులు గత నెల 19వ తేదిన చైర్ పర్సన్ చెవుల స్వప్నకు వ్యతిరేకంగా అవిశ్వాస తీర్మానాన్ని కలెక్టర్ కు అందజేశారు. దీనిపై కలెక్టర్ ఆదేశాలతో శుక్రవారం (ఈ నెల 13 వ తేదిన) బలపరీక్ష కోసం ఆర్డిఓ అనంత రెడ్డి ఆధ్వర్యంలో తట్టి అన్నారం వార్డ్ కార్యాలయంలో పోలీసు బందోబస్తు నడుమ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మూడు రోజుల క్రితం క్యాంపుకు తరలి వెళ్లిన 17 మంది కౌన్సిలర్లు నేరుగా సమావేశానికి హాజరయ్యారు. మిగతా ఏడుగురు సభ్యులు గైర్హాజరయ్యారు. చైర్ పర్సన్ చెవుల స్వప్న పై



బలపరీక్షలో చైర్పర్సన్ స్వప్నకు వ్యతిరేకంగా చేతులు లేపుతున్న మెజారిటీ సభ్యులు

నిర్వహించిన బలపరీక్షలో 17 మంది కౌన్సిలర్లు స్వప్నకు వ్యతిరేకంగా చేతులెత్తి అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకున్నారు. దీంతో మెజార్టీ కోల్పోయిన చెవుల స్వప్న చైర్పర్సన్ పదవిని కోల్పోయింది. సమావేశం అనంతరం ఆర్డిఓ అనంతరెడ్డి మున్సిపల్ కమీషనర్ రవీందర్ రెడ్డి తో కలిసి మాట్లాడుతూ.. చెవుల స్వప్న పై ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మాన బలపరీక్షలో స్వప్నకు వ్యతిరేకంగా 17 మంది కౌన్సిలర్లు చేతులు లేపి అవిశ్వాస తీర్మానాన్ని నెగ్గించుకున్నట్లు ఆర్డీవో అనంతరెడ్డి అధికారికంగా ప్రకటించారు. తదుపరి కలెక్టర్ ఆదేశాలతో చైర్ పర్సన్ ఎన్నిక ఎప్పుడు అనేది త్వరలో తెలుస్తుందని, అప్పటివరకు వైస్ చైర్ పర్సన్ గా కొనసాగుతున్న చామ సంపూర్ణ రెడ్డి ఇన్చార్జి చైర్పర్సన్ గా కొనసాగనున్నట్లు తెలిపారు.

### పంతం నెగ్గించుకున్న పండుగల జయశ్రీ రాజు

గత రెండు సంవత్సరాలుగా ఎలాగైనా చైర్ పర్సన్ పీఠాన్ని దక్కించుకోవాలని చూస్తున్న 8వ వార్డు కౌన్సిలర్ పండుగల జయశ్రీ రాజు పంతం నెగ్గించుకున్నారు. మున్సిపాలిటీ చైర్ పర్సన్ పదవిని ఆశించిన పండుగల జయశ్రీ రాజు పార్టీలకు అతీతంగా మెజార్టీ సభ్యుల మద్దతు కూడగట్టుకుని అవిశ్వాస తీర్మానానికి తెర లేపారు. శుక్రవారం నిర్వహించిన బలపరీక్షలో 17 మంది మెజారిటీ సభ్యులు చైర్పర్సన్ స్వప్నకు వ్యతిరేకంగా చేతులులేపి స్వప్నను గద్దె దింపగలిగారు. దీంతో చైర్ పర్సన్ పీఠాన్ని ఆశిస్తున్న పండుగల జయశ్రీ రాజు మార్గం సుగమమైంది. కేవలం మూడు నెలలే ఉన్నటువంటి చైర్పర్సన్ పదవీకాలం కోసం పండుగల జయశ్రీ రాజు తీవ్రంగానే ప్రయత్నించారు. చైర్పర్సన్ పీఠం ఖాళీ కావడంతో చైర్ పర్సన్ కోసం నిర్వహించే ఎన్నికల్లో మెజారిటీ కౌన్సిల్ సభ్యులు పండుగల జయశ్రీ రాజుకు మద్దతు తెలిపి ఏకగ్రీవంగా ఎన్నుకుంటే పదవి కాలం ముగిసే వరకు పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గా పండుగల జయశ్రీ రాజు కొనసాగుతారు. ఎన్నిక నిర్వహించేంతవరకు ఇన్చార్జి చైర్ పర్సన్ గా ప్రస్తుత వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి కొనసాగుతున్నారు.



చైర్పర్సన్ పదవిని కోల్పోయిన చెవుల స్వప్న

### చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహణ సస్పెన్సే..?

కీలక రాజకీయ పరిణామాల నడుమ పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ చైర్పర్సన్ పీఠం ఖాళీ అయింది. తిరిగి చైర్ పర్సన్ ఎవరు అనేదాని పై ఎన్నిక నిర్వహించాల్సి ఉంటుంది. చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహించేంతవరకు చైర్ పర్సన్ బాధ్యతలు వైస్ చైర్ పర్సన్ నిర్వహిస్తారు. అయితే ఇక్కడే ఒక ట్విస్ట్ మొదలయ్యింది. కేవలం మూడు నెలలే ఉన్నటువంటి పాలకవర్గం పదవీకాలంలో చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహిస్తారా అనేది సస్పెన్స్ గా మారింది. అందుకు సంబంధించి ఆర్డిఓ అధికారికంగా చేసిన ప్రకటనలే సస్పెన్స్ కు బలం చేకూరుస్తున్నాయి. 17 మంది సభ్యులు ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గిన అనంతరం.. ఆర్డీవో అనంతరెడ్డి అధికారికంగా మీడియాతో మాట్లాడుతూ.. చైర్ పర్సన్ ఎన్నిక ఎప్పుడు ఉంటుందని మీడియా ప్రశ్నకు సమాధానంగా, సమయం అంటూ ఏమీ లేదని, ఒక్క రోజైనా పట్టొచ్చు, ఆరు నెలలైనా పట్టొచ్చు అని వివరించారు. ఈ ప్రకటననే ప్రస్తుతం పలు అనుమానాలకు దారితీస్తుంది. నిర్ణీత సమయంలో చైర్పర్సన్ ఎన్నిక నిర్వహిస్తే కనుక పండుగల జయశ్రీ రాజు చైర్పర్సన్ గా ఎన్నుకోవడం లాంఛనప్రాయం అవుతుంది. లేదంటే ఎన్నికల్లో జాప్యం ఏర్పడితే కనుక పదవిని ఆశిస్తున్న పండుగల జయశ్రీ రాజు ఆశలపై నీరు చల్లినట్లు అవుతుంది. ఇందుకు తోడు ఇంచార్జ్ చైర్ పర్సన్ గా కొనసాగనున్న చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి రాజకీయ వ్యూహాలకు పదును పెట్టి, పదవి కాలం పూర్తయ్యే మూడు నెలల వరకు ఇన్చార్జి చైర్ పర్సన్ గా కొనసాగాలని ప్రయత్నం చేస్తే గనుక పండుగల జయశ్రీ రాజుకు చైర్ పర్సన్ పీఠం దక్కించుకోవడం కష్టమే అవుతుంది. ఈ సస్పెన్స్ వీడాలంటే చైర్ పర్సన్ ఎన్నిక నిర్వహిస్తారా లేదా అనేది కొద్ది రోజులు వేచి చూడాల్సిందే.



చైపర్సన్ పదవిని ఆశిస్తున్న పండుగల జయశ్రీ రాజు



ఇంచార్జ్ చైర్పర్సన్ గా కొనసాగనున్న వైస్ చైర్పర్సన్ చామ సంపూర్ణ విజయశేఖర్ రెడ్డి

# కార్మిక వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పొద్దు

18 న కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా

23 న చేలో హైదరాబాద్ లను జయప్రదం చేయండి

బీఆర్టీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్,

బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్



నర్సంపేట (వరంగల్), సెప్టెంబర్ 13, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : భవన నిర్మాణ కార్మికులకు కార్మిక వెల్ఫేర్ బోర్డు ద్వారా అందిస్తున్న సంక్షేమ పథకాలను ఇన్సూరెన్స్ కంపెనీలకు ఇవ్వొద్దని బీఆర్టీయూ భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి పాలడుగుల రమేష్, బీఆర్టీయూ జిల్లా అధ్యక్షులు గోనె యువరాజ్ లు అన్నారు. శుక్రవారం నర్సంపేట పట్టణంలోని సిఐటియు కార్యాలయంలో భవన నిర్మాణ కార్మిక సంఘాలతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్ఫేర్ బోర్డు ఏర్పడిన నాటి నుండి అనేక వేల మందికి 8 రకాల సంక్షేమ పథకాలను వెల్ఫేర్ బోర్డు అందించిందని తెలిపారు. కానీ ప్రభుత్వం వెల్ఫేర్ బోర్డు సంక్షేమ పథకాలను బోర్డు ద్వారా కాకుండా ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పచెప్పాలని చూడడం కార్మికుల పొట్టకొట్టడానికేనని మండిపడ్డారు. బోర్డులో వేలకోట్ల రూపాయలు జమ అవుతున్నా ఆ డబ్బులను కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేయకుండా వెల్ఫేర్ బోర్డు కార్మిక శాఖ రాష్ట్ర ప్రభుత్వం తమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ సంక్షేమ పథకాలను పెంచకుండా కార్మికులకు పూర్తిస్థాయి బీమాలు అందజేయకుండా నిర్లక్ష్యం చేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉన్న సంక్షేమ పథకాలను నీరుగార్చే విధంగా బోర్డు అధికారులు, ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నారని, బోర్డులో ఉన్న డబ్బులు కార్మికుల కోసం కాకుండా ఆఫీసు ఆర్భాటాల కోసం ఖర్చు చేస్తున్నారని ఆరోపించారు. వంద కోట్ల రూపాయలు ఆఫీసు నిర్వహణ కోసం వెల్ఫేర్ బోర్డు నుండి తీయడం ఏంటని ప్రశ్నించారు. ఇన్సూరెన్స్ కంపెనీలకు వెల్ఫేర్ బోర్డు ద్వారా ఇస్తున్న సంక్షేమ పథకాల నుండి నాలుగు సంక్షేమ పథకాలను అప్పచెప్పడం మూలంగా కార్మికులు నష్టపోతారని, ప్రైవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలు అనేక సాకులు చూపి కార్మికులకు భీమాలు, సంక్షేమ పథకాలు అందించకుండా మోసం చేసే ప్రమాదముందని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వమే తగు చర్యలు తీసుకొని ఆగస్టు 21న విడుదల చేసిన నోటిఫికేషన్ రద్దుచేసి బోర్డు ద్వారానే భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని, బోర్డులో జరుగుతున్న అవినీతి అక్రమాలకు అడ్డుకట్ట వేసి కార్మికులకు పెండింగ్ లో ఉన్న సంక్షేమ పథకాలను విడుదల చేసి కార్మిక సంక్షేమానికి తోడ్పాటు అందించాలని కోరారు. వెల్ఫేర్ బోర్డులో గిగ్గ కార్మికులను చేర్చొద్దని, గిగ్గ కార్మికులకు భవన నిర్మాణ కార్మికులకు ఎలాంటి సంబంధం ఉండదని తేల్చి చెప్పారు. భవన నిర్మాణ కార్మికులు నిర్మాణాలు చేస్తున్న సమయంలో వచ్చే సెస్ వెల్ఫేర్ బోర్డులో జమవుతుందని, ఆ డబ్బులు తిరిగి కార్మికుల సంక్షేమానికి ఖర్చు చేస్తుంటారు. గిగ్గ కార్మికుల ద్వారా వెల్ఫేర్ బోర్డు కు ఎలాంటి సెస్ లు రావని అట్లాంటప్పుడు బోర్డుల వారిని కలపడం సరికాదన్నారు. వెల్ఫేర్ బోర్డు ప్రకటించిన టెండర్ ను వెంటనే రద్దు చేయాలని లేని పక్షంలో కార్మికులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగుతారని దీనికి పూర్తి బాధ్యత ప్రభుత్వం వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ నెల 18న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను, అదేవిధంగా ఈనెల 23న చలో హైదరాబాద్ కమిషనర్ కార్యాలయం ముందు జరిగే ఆందోళనకు రాష్ట్రంలో ఉన్న భవనిర్మాణ కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో హమాలీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొల్లూరు లక్ష్మీనారాయణ, సిఐటియు జిల్లా నాయకులు కందికొండ రాజు, ఏఐఎఫ్టీయూ జిల్లా నాయకులు కుమార్, బి ఆర్ టి యు నాయకులు నేరెళ్ల బిక్షం, మహిళా రాజు రాజశేఖర్, కుమార్, రాజేందర్, గరికపాటి రామ్మోహన్, విరసారపు రాజకుమార్, అక్కడి అనిల్ కుమార్, చెరుకు సంపత్, తాళ్లపల్లి రవి, గడ్డం సత్యం, పల్లె రాజు, మోటూరు జీవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి

మహా అన్నదానంలో పాల్గొన్న
టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్



నర్సంపేట (వరంగల్ ), సెప్టెంబర్ 13, ప్రభాత సూర్యుడు ప్రతినిధి : ఘననాథుని ఆశీస్సులతో ప్రజలు సుఖ శాంతులతో ఉండాలని టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ అకాంక్షించారు. శుక్రవారం 18వ వార్డు ఆర్య సమాజ్ వినాయక మండపంలో గణపయ్యను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దొడ్డిపాటి అనిల్ ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా హాజరై మహా అన్నదానంలో పాల్గొని భక్తులకు స్వయంగా వడ్డించారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ అధ్యక్షులు బత్తిని రాజేందర్, పుల్లూరి పెద్ద రవి, పుల్లూరి చిన్న రవి, బొమ్మగాని రాజు, రాధారపు ప్రవీణ్, పుల్లూరి మోహన్, చిప్ప నాగ, బిట్ల మనోహర్ పొనగంటి రవి, మంద హరీష్, వడ్లకొండ రంజిత్, గిరగాని దిలీప్, రాస మల్ల లక్ష్మణ్, గజ్జల దత్తు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

